# Blood Donation Camp at AIIMS Bibinagar

## AIIMS NURSES LEAD BLOOD DONATION CAMP

**DC CORRESPONDENT**
HYDERABAD, MAY 12

Over 40 persons donated blood on International Nurses Day at AIIMS Bibinagar. The camp was held in collaboration with the Red Cross Society. AIIMS nursing officers actively donated blood and motivated others.

Organised by Gurram Ram Reddy, senior nursing officer, the event saw the presence of AIIMS executive director Prof. Amita Aggarwal, medical superintendent Dr Kuldeep G.B., Chief Nursing Officer Dr Latha T., and Deputy Director Dr Rajneesh Mishra.

www.manatelangana.news
మన తెలంగాణ

# ఎయిమ్స్ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం



**మన తెలంగాణ / బీబీనగర్ :** అంతర్జాతీయ నర్సుల దినోత్స వాన్ని పురస్కరించుకుని బీబీన గర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో సీని యర్ నర్సింగ్ ఆఫీసర్ గుర్రం రాం రెడ్డి ఆధ్వర్యంలో మంగళ వారం హైద్రాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.రక్తదాన శిబిరంలో సీనియర్ నర్సింగ్ అధికా రులు,నర్సింగ్ అధికారులు, విద్యార్థులు, సిబ్బంది, ప్రజలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.నర్సింగ్ సేవలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను చాటుతూ ఎయిమ్స్ నర్సింగ్ అధికారులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి, ఇతరులను కూడా ప్రోత్సహించారు.ఈ సందర్భంగా చీఫ్ నర్సింగ్ ఆఫీ సర్ డాక్టర్ లతా టి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుల్దీప్ జీబీ,డిప్యూటీ డైరెక్టర్ రజనీష్ మిశ్రా,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ అమితా అగర్వాల్ రక్త దాతలతోపాటు నిర్వాహకులను అభినందించారు.శిబిరంలో మొత్తం 42 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు.

13 May 2026 - Page 9

పాల్గొన్నారు

# ఎయిమ్స్ లో రక్తదానం చేసి స్ఫూర్తినిచ్చిన నర్సులు

బీబీనగర్, మే **12** ప్రభాతవార్త



: ఎయిమ్స్ బీబీనగర్‌లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నర్సింగ్ అధికారులు, నర్సింగ్ అధికారులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. సేవే లక్ష్యంగా పనిచేసే నర్సింగ్ సిబ్బంది సామాజిక బాధ్యతలో భాగంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారు. ఈ శిబిరంలో మొత్తం 42 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ అమితా అగర్వాల్ రక్తదాతలను నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ నర్సింగ్ ఆఫీసర్ డాక్టర్ లతా, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుల్దీప్, డిప్యూటీ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) రజనీష్ మిశ్రా, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ గుర్రం రామ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.